పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శుక్రవారం 21-08-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య
# 27 సార్లు పొడిచారు

1 నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి
1 జల్సాలు, డబ్బు కోసమే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల వెల్లడి
1 గతంలో మందలించడంతో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్న నిందితుడు
1 70 సీసీ కెమెరాలు పరిశీలించి ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేసిన పోలీసులు
1 నిందితుల నుంచి రూ. 1.54 లక్షల నగదు, ఐఫోన్ స్వాధీనం



నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. విలాసాలకు అలవాటు పడిన ఇద్దరు మైనర్ విద్యార్థులే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుల్లో ఒకరు ఆమెను ఏకంగా 27 సార్లు కత్తితో పొడిచి అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ కేసు వివరాలను వెల్లడించారు. - మిగతా 2 లో

## భారీ చిత్రాలకు కొత్త రూల్
## తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు




8 టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
8 పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
8 టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
8 నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
8 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు

భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. - మిగతా 2 లో




## సీఎం రేవంత్‌పై
## కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు

8 పరకాల టికెట్‌పై రేవంత్‌ను ప్రశ్నించిన కొండా సుష్మిత
8 రేవూరికి టికెట్ ఎలా ఖరారు చేస్తారని నిలదీత
8 టికెట్లను అధిష్ఠానమే నిర్ణయిస్తుందని స్పష్టీకరణ
8 కొండా మురళికి ఎమ్మెల్సీ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్న
8 బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని రేవంత్‌పై ఆరోపణలు

తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరోసారి వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పిలుపునిచ్చారు. దీనిపై - మిగతా 2 లో


## రష్యాలో డ్రోన్ దాడి.. భారత వైద్య విద్యార్థికి గాయాలు

8 రష్యాలోని ఉఫాలో డ్రోన్ దాడిలో భారత విద్యార్థికి గాయాలు
8 బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో చదువుతున్న బాధితుడు
8 విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రకటించిన భారత ఎంబసీ



రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో, రష్యాలోని ఉఫా నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక భారతీయ విద్యార్థి గాయపడ్డారు. ప్రస్తుతం బాధితుడు స్థానిక ఆసుపత్రిలో చికిత్స - మిగతా 2 లో

## 'జమ్మూకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం'



8 అమెరికా రాయబారి సెర్గియో
8 ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన అమెరికా రాయబారి సెర్గియో గోర్
8 జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసిన అమెరికా ప్రతినిధి

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పష్టం చేశారు. కేంద్రం, జమ్మూకశ్మీర్ యంత్రాంగం భద్రతను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే అమెరికా తన ప్రయాణ హెచ్చరికను మరోసారి సమీక్షించే అవకాశం ఉందని వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో శ్రీనగర్‌లో భేటీ అనంతరం గోర్ మీడియాతో మాట్లాడారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, అలాగే 2025లో - మిగతా 2 లో



## హార్ముజ్‌పై ఇరాన్ పట్టు సడలుతోందా

8 కీలక జలసంధిలో మారుతున్న సమీకరణాలు
8 2 వారాల్లో ఒమన్ మార్గాన్ని ఎంచుకున్న 80 శాతం నౌకలు
8 అమెరికా నౌకాదళ రక్షణతో పెరుగుతున్న నౌకల రాకపోకలు
8 ప్రత్యామ్నాయ మార్గంతో ఇరాన్‌కు టోల్ ఆదాయం తగ్గే పరిస్థితి

ప్రపంచ ఇంధన రవాణాకు గుండెకాయలాంటి హర్మూజ్ జలసంధి ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ కీలక సముద్ర మార్గంపై ఇరాన్ ఆధిపత్యం క్రమంగా తగ్గుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికా నౌకాదళం కొనసాగిస్తున్న దిగ్బంధం, ప్రత్యామ్నాయ మార్గాల్లో పెరుగుతున్న నౌకల రాకపోకలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. దీంతో యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా హర్మూజ్‌పై ఇరాన్ పట్టు బలహీనపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.సముద్ర నౌకల కదలికలను పర్యవేక్షించే మెరైన్‌ట్రాఫిక్ గణాంకాల ప్రకారం.. - మిగతా 2 లో

## 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

8 రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
8 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
8 బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు




దేశంలో రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేసే దిశగా కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం - మిగతా 2 లో

## ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

8 వైసీపీ అధినేత జగన్
8 రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
8 కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
8 రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా



కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ - మిగతా 2 లో

# ప్రజాసమస్యలు అసెంబ్లీలో చర్చిస్తేనే విలువ

1 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
1 అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చిస్తే విలువ, గుర్తింపు
1 అలాకాకుండా బయట కూర్చొని ఎంత మాట్లాడినా విలువ ఉండదు
1 అసెంబ్లీ లాబీలో మీడియాతో చంద్రబాబు



దేవాలయం వంటి అసెంబ్లీని ఓ పార్టీ మొత్తం బహిష్కరించడం చరిత్రలోనే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చిస్తే విలువ, గుర్తింపు ఉంటాయని, అలాకాకుండా బయట కూర్చొని ఎంత మాట్లాడినా ఏం విలువ ఉండదని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ అనేది అత్యున్నత స్థానమని అలాంటి వేదికను ఓ పార్టీ బహిష్కరించడం తన రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. ప్రజలు సభ్యుల్ని ఎన్నుకునేది తమ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతారనేనని సీఎం అన్నారు. గతంలో 1978లో వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డిలు ఇద్దరే సభను అల్లాడించారని గుర్తు చేశారు. 1989-94 సమయంలో ఎన్టీఆర్ మధ్యలో కొన్ని రోజులు సభకు రాకపోయినా తామంతా పార్టీ తరపున అసెంబ్లీలో ప్రజల కోసం పోరాడామని వివరించారు. 2019-24 మధ్య తాను సభలో సవాల్ చేసి బయటకు వచ్చినా తమ ఎమ్మెల్యేలు చివరి రోజు వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించారని వెల్లడించారు. గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే సభకు రాకుండా బయట కూర్చొని డీఎస్సీపై - మిగతా 2 లో


## 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'
## డేటా సెంటర్లపై అనుమానాలు వద్దు

8 రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్
8 విశాఖ డేటా సెంటర్లపై అపోహలు వ్యాప్తి చేస్తున్నారన్న మంత్రి
8 డేటా సెంటర్లకు పోలవరం పారిశ్రామిక వాటా నుంచి నీటిని కేటాయిస్తామని స్పష్టత
8 థర్మల్ పవర్ ప్లాంట్‌తో పోలిస్తే డేటా సెంటర్ల నీటి వినియోగం చాలా తక్కువని వివరణ
8 నీటి వనరులపై ప్రభావం చూపుతాయని పౌర సంఘాలు, విపక్షాల ఆందోళన



**కబురు న్యూస్, అమరావతి, ఆగస్టు 19 :** విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లపై కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని, దీనివల్ల ప్రజలకు గానీ, సాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదని - మిగతా 2 లో

## అంగన్వాడీలకు భారీ శుభవార్త.. టీచర్లకు రూ. 2 లక్షలు , హెల్పర్లకు రూ.1 లక్ష పెరిగిన సర్వీస్ బెనిఫిట్స్




**నిజం న్యూస్ హైదరాబాద్ ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రేవంత్ రెడ్డి సర్కార్ భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. రిటైర్మెంట్ సమయంలో అంగన్వాడీ సిబ్బందికి అందించే సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేసింది. దీంతో 65 ఏళ్ల వయస్సు పూర్తై రిటైర్ అయ్యే అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, అంగన్వాడీ హెల్పర్లకు రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రయోజనం అందనుంది. అంతేకాదు 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్వాడీ సిబ్బంది స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగే వారికి కూడా ఇవే ప్రయోజనాలను వర్తింపజేయనున్నట్లు సర్కార్ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ మిషన్ సక్షమ్ అంగన్వాడీ పోషణ్ 2.0 మార్గదర్శకాల ప్రకారం.. అంగన్వాడీ సిబ్బందికి గరిష్ట పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లుగా నిర్ణయించారు. గతంలో అంగన్వాడీ టీచర్లకు రూ.లక్ష.. హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లకు రూ.50 వేలుగా సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ ఉండేవి. అయితే ప్రభుత్వం ఈ మొత్తాలను పెంచింది. కొత్త నిబంధనల ప్రకారం 65 ఏళ్ల వయస్సులో విధుల నుంచి వైదొలిగే అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష చొప్పున సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ అందిస్తున్నారు. అలాగే 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్వాడీ సిబ్బంది స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగినా ఈ ప్రయోజనాలు పొందే అవకాశం కల్పించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2,572 మంది అంగన్వాడీ సిబ్బంది బ్యాంకు అకౌంట్లలో సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ కింద రూ.15.61 కోట్లు జమ చేశారు. ఇందులో 473 మంది అంగన్వాడీ టీచర్లకు రూ.4.73 కోట్లు.. 1,930 మంది అంగన్వాడీ హెల్పర్లకు రూ.9.65 కోట్లు చెల్లించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

## రామన్నపేట మండలంలో రాత్రి పెట్రోలింగ్ పెంచాలని CI కి వినతి పత్రం



**నిజం న్యూస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆగస్టు 19:** రామన్నపేట మండలంలోని పలు గ్రామాలలో యువత రాత్రి సమయంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని, ప్రజలనుంచి వచ్చిన సమాచారం మేరకు దీనిని అరికట్టేందుకు రాత్రి సమయంలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్ రామన్నపేట జ× కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,రామన్నపేట మండలంలోని,అన్ని గ్రామాలలో రాత్రి 9 గంటల తర్వాత కొంతమంది యువకులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారని, దీనివలన మహిళలు, వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గ్రామాలలో గొడవలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, విద్యార్థులపై చెడు ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున పోలీస్ శాఖ వారు రాత్రి 8 గ్రావీ నుండి ఉదయం 12 ౹ావీ వరకు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ఈ విషయంలో పోలీస్ అధికారులు సహకరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రామన్నపేట లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**నిజం న్యూస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆగస్టు 19,:** ఈ రోజు రామన్నపేట మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెడబోయిన ఉపేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి భాషా మల్ల సంతోష్ కుమార్, కార్యదర్శి కమల్ శెట్టి శ్రీకాంత్ గౌరవ సలహాదారులు నాగటి యాదయ్య, మొగిలి రమేష్ వెంకటరమణ, నకిరేకంటి రవి, నకరికంటి శీను,రుద్ర చంద్రశేఖర్,మహేందర్,భార్గవ్ ఆది పాల్గొనడం జరిగింది.

## తుల్జాభవాని దర్శించుకొని వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు బాలుర కుటుంబాలని పరామర్శించిన జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 19:** ఇటీవల తుల్జాభవాని దర్శించుకొని వస్తుండగా గాయత్రి నగర్ డివిజన్ కు వివేకానందనగర్ కాలనీకి చెందిన గణేష్ చౌదరి , చౌగారామ్ కుమారులు ఉజ్వల్ చౌదరి , దివిష్ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, తుంగం శ్రీనివాసరావు బండారు ప్రసన్నాంజనేయులు పవన్ నాయుడు కుంపట్ల రాంబాబు అడ్డాల ఈరబాబు విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమం.. 800 మంది పిల్లలు, యువతకు సైబర్ భద్రతపై అవగాహన

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 19:** తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సురక్ష కా తిరంగా -- టువర్డ్స్ ఏ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ" నెలరోజుల సైబర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప సొసైటీలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.



కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే సమయంలో అప్రమత్తత, జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని ఆమె సూచించారు. ఓటీపీ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఫేక్ ఉద్యోగ ఆఫర్లు, వ్యక్తుల పేరుతో జరిగే మోసాలు, ఇతర ఆన్‌లైన్ స్కామ్‌ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీసీపీ హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, ధృవీకరించని సందేశాలకు స్పందించడం చేయకూడదని తెలిపారు. యువత సైబర్ సేఫ్టీ అంబాసిడర్లుగా మారి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 800 మంది పిల్లలు, యువత చురుకుగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాదాపూర్ శ్రీధర్, మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ కె.వి. సుబ్బారావు, ఎస్‌ఐలు నరేష్, గిరీష్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల్లో నిరంతరం సైబర్ అవగాహన పెంపొందించడం, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం ద్వారా సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షిత సమాజాన్ని నిర్మించేందుకు సైబరాబాద్ పోలీస్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# బీసీ మహిళలకు అదిరిపోయే అవకాశం

ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్

నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 19

100% సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్

తెలంగాణ ప్రభుత్వం బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకంను అమలు చేస్తోంది.

దరఖాస్తులు ప్రారంభం: 15-08-2026
చివరి తేదీ: 15-09-2026
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
మిషన్ విలువ: రూ.12,000
100% సబ్సిడీ
?? బీసీ మహిళలకు అవకాశం

తొలి దశలో 119 నియోజకవర్గాల్లో 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించేలా ప్రణాళిక ఉంది. ప్రతి నియోజకవర్గంలో 1,000 మంది మహిళలను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

**అర్హతలు**

తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళ అయి ఉండాలి
బీసీ వర్గానికి చెందినవారు అయి ఉండాలి
వయస్సు 18 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి
కుటుంబ వార్షిక ఆదాయం
గ్రామీణ ప్రాంతాల్లో: రూ.1.50 లక్షలలోపు
పట్టణ ప్రాంతాల్లో: రూ.2 లక్షలలోపు
కుట్టుపనిపై శిక్షణ/నైపుణ్యం ఉన్న మహిళలకు ప్రాధాన్యం

వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, పేద మహిళలకు నిబంధనల ప్రకారం ప్రాధాన్యం ఉంటుంది.

**దరఖాస్తుకు సిద్ధంగా ఉంచుకోవాల్సినవి**

1 ఆధార్ కార్డు
2 రేషన్ కార్డు
3 మీసేవ కుల ధ్రువీకరణ పత్రం
4 ఇన్కం సర్టిఫికెట్
5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో
6 టైలరింగ్ ట్రైనింగ్ సర్టిఫికెట్(ఉంటే)
7 మొబైల్ నంబర్

అర్హులైన బీసీ మహిళలు తప్పకుండా వినియోగించుకోవాలి.

## నకిలీ వాట్సాప్ ప్రొఫైల్‌తో రూ.1 కోటి మోసం
## 10 రోజుల్లోనే డబ్బు పునరుద్ధరణ : సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్



**నిజం న్యూస్ సైబరాబాద్ ఆగస్టు 19:** వాట్సాప్‌లో యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్ సృష్టించి రూ.1 కోటి సైబర్ మోసానికి పాల్పడిన కేసులో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన లిదీపక్ కుమార్ (37)లిను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దీపక్ కుమార్ వాటర్-ప్లాంట్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మోసపోయిన మొత్తం రూ.1 కోటిని సురక్షితం చేసి, బాధితుడికి పూర్తిగా తిరిగి అందించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, 04.08.2026న ఒక చీరల రిటైల్ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చిందని తెలిపారు. ఆ సందేశం సంస్థ యజమానే పంపారని నమ్మిన అకౌంటెంట్, సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంక్ ఖాతా నుంచి రూ.1,00,00,000/-ను ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేశారని చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారని సీపీ తెలిపారు. దర్యాప్తులో మోసపూరితంగా బదిలీ అయిన మొత్తం =శీఝశ్రీ వీశీఝ౹ాజ్. ౹ా౯ం. పేరుతో నిర్వహిస్తున్న కార్పొరేట్ కరెంట్ ఖాతా ద్వారా మళ్లించబడినట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన నిధులను తరలించేందుకు లిమ్యూల్ అకౌంట్‌లిగా ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. బ్యాంకు లావాదేవీలు, నిధుల కదలిక ఇతర దర్యాప్తు ఆధారాలను విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించామని సీపీ తెలిపారు. దీపక్ కుమార్‌ను లక్నో, ఉత్తరప్రదేశ్‌లో 08.08.2026న అరెస్ట్ చేశామని చెప్పారు. అనంతరం అతడిని లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరచి ట్రాన్సిట్ రిమాండ్ పొందామని, ఆ తర్వాత నిందితుడిని సైబరాబాద్‌కు తీసుకువచ్చి కూకట్‌పల్లిలోని ×శ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామని తెలిపారు. న్యాయస్థానం నిందితుడిని జ్యుడీషియల్




కస్టడీకి రిమాండ్ చేసిందని వివరించారు. పోలీసుల వేగవంతమైన చర్యలు, న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకోవడం వల్ల మోసపోయిన రూ.1 కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు. రంగారెడ్డి ౹ాణజీ మార్గదర్శకత్వంలో, కూకట్‌పల్లిలోని × అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-×శ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, రంగారెడ్డి వారు మోసపోయిన మొత్తాన్ని సురక్షితం చేసి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేశారని చెప్పారు. దీంతో 14.08.2026న, ఘటన జరిగిన 10 రోజుల్లోనే మోసపోయిన మొత్తం రూ.1 కోటిని బాధితుడికి పూర్తిగా పునరుద్ధరించామని, ఈ మొత్తం పునరుద్ధరణ చట్టబద్ధమైన న్యాయ ప్రక్రియకు అనుగుణంగా జరిగిందని సీపీ తెలిపారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ పోర్టల్ (చీజ౯ా) ద్వారా నిర్వహించిన తదుపరి విశ్లేషణలో నిందితుడి బ్యాంకు ఖాతాకు ఇతర రాష్ట్రాల్లో నమోదైన సైబర్ క్రైమ్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించామని సీపీ తెలిపారు. ఈ కేసులో మిగిలిన నిందితులను గుర్తించడం, వారి పాత్రలను నిర్ధారించడం, పూర్తి మనీ ట్రయిల్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ. మన్మోహన్, ఎస్‌ఐ శ్రీనివాసులు, వారి బృందం దర్యాప్తు చేశారు. సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ డీసీపీ కె. పుష్ప, మార్గదర్శకత్వంలో, సైబర్ క్రైమ్స్, సైబరాబాద్ ఏసీపీ ఎ. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది.

**సైబరాబాద్ పోలీసుల సూచనలు**

అధిక మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని వచ్చే ప్రతి ఆర్థిక అభ్యర్థనను డబ్బు పంపే ముందు ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ మార్గం ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. వాట్సాప్ సందేశాలు, ప్రొఫైల్ ఫొటోలు లేదా డిస్‌ప్లే నేమ్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని ఆర్థిక అభ్యర్థన చేస్తున్న వ్యక్తి గుర్తింపును నిర్ధారించకూడదని తెలిపారు. వాట్సాప్ లేదా ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే లితెలియని ఏపీకే ఫైళ్లు లేదా అనుమానాస్పద అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయకూడదనిలి సూచించారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే లి1930కు కాల్ చేయాలని లేదా చీఫ్‌అశీఝశ్రీ జఎవతీ జతీఅఎవ =వజూశీతీఅఅస్త్ర ౹ాశీత్రీఝశ్రీ (చీజ౯ా) ద్వారా ఫిర్యాదు చేయాలనిలి తెలిపారు. వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నిధులను త్వరగా సురక్షితం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రత్యేకంగా డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే అసాధారణమైన లేదా అత్యవసరమైన డబ్బు బదిలీ అభ్యర్థనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డబ్బు బదిలీ చేసే ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా ధృవీకరించుకోవాలని సీపీ సూచించారు.

# సహధర్మచారిణితో... ఏడుసార్లు ప్రేమలో

**నిజం న్యూస్ హైదరాబాద్, ఆగస్టు 19:** ఒక మనవడు తన 80 ఏళ్ల తాతగారిని ఇలా అడిగాడు: "తాతయ్యా... మీరు ఒకే స్త్రీని 60 ఏళ్ల పాటు ఎలా ప్రేమించగలిగారు?" మనవడు తాతయ్య నుండి ఇలాంటి సమాధానాలు వస్తాయని ఊహించాడు: "పరస్పర అవగాహన ఉండాలి..."

**"మనసు విప్పి మాట్లాడుకోవాలి..."**

**"సర్దుకుపోవడం, రాజీ పడటం నేర్చుకోవాలి..."**

కానీ తాతగారు చిరునవ్వు నవ్వి, క్షణం పాటు బామ్మ వైపు చూసి ఇలా అన్నారు:

"నేను ఒకే స్త్రీని 60 ఏళ్ల పాటు ప్రేమించానని నీతో ఎవరు చెప్పారు?"

ఆ మాటకి మనవడు ఆశ్చర్యపోయాడు.

**తాతగారు కొనసాగిస్తూ...**

**మొదటి ప్రేమ :** "20 ఏళ్ల వయసులో, ఆమె సౌందర్యానికి, ఆమె ఉత్సాహభరితమైన మనస్తత్వానికి ముగ్ధుడనై ఆమెతో ప్రేమలో పడ్డాను.

**రెండవ ప్రేమ :** 30 ఏళ్ల వయసులో, ఆమె ఒక తల్లిగా మారింది. రాత్రంతా నిద్రపోకుండా, మన పాపాయిని ఒడిలో జోలపాడి నిద్రపుచ్చిన ఆ మాతృమూర్తిని చూసి మళ్లీ ప్రేమలో పడ్డాను.

**మూడవ ప్రేమ :** 40 ఏళ్ల వయసులో, కుటుంబ బాధ్యతల భారమంతటినీ పెదవులపై చిరునవ్వుతో మోసిన ఆ ధైర్యవంతురాలైన స్త్రీతో ప్రేమలో పడ్డాను.

**నాల్గవ ప్రేమ :** 50 ఏళ్ల వయసులో, మన పిల్లల భవిష్యత్తు కోసం తన స్వంత కలలను, ఆశలను త్యాగం చేసిన ఆ సమర్పణ భావంతో ప్రేమలో పడ్డాను.

**ఐదవ ప్రేమ :** 60 ఏళ్ల వయసులో, ఆమె ముఖంలో ముడతలు వచ్చాయి. కానీ నా ఒక్క చూపుతోనే నా బాధను, ఆందోళనను అర్థం చేసుకునే ఆ జీవిత భాగస్వామితో ప్రేమలో పడ్డాను.

**ఆరవ ప్రేమ :** 70 ఏళ్ల వయసులో, ప్రతీ రోజూ క్రమం తప్పకుండా 'టాబ్లెట్లు వేసుకున్నారా?' అని అడిగే ఆ ప్రేమమూర్తితో ప్రేమలో పడ్డాను. ఆమె ఆప్యాయత నా హృదయాన్ని తాకింది.

**ఏడవ ప్రేమ :** ఇక ఇప్పుడు, 80 ఏళ్ల వయసులో... నా పక్కనే నెమ్మదిగా అడుగులు వేస్తూ, పాత జ్ఞాపకాలను మళ్లీ మళ్లీ చెబుతూ, నాతో కలిసి నవ్వే ఈ తోటి ప్రయాణీకురాలితో ప్రేమలో ఉన్నాను."

మనవడు నిశ్చేష్టుడై, మౌనంగా ఉండిపోయాడు.

తాతగారు చిరునవ్వుతో ఆఖరిగా ఇలా అన్నారు:

"వివాహం అంటే జీవితాంతం ఒకేలా ఉండే వ్యక్తితో కలసి జీవించడం కాదు.

కాలం మారే కొద్దీ... రకరకాల రూపాలుగా మారే అదే వ్యక్తితో, పదే పదే మళ్లీ మళ్లీ ప్రేమలో పడటం నేర్చుకోవడం!"

అందం మారుతుంది.

వయసు మారుతుంది.

శరీరం మారుతుంది.

పరిస్థితులు మారుతాయి.

కానీ ప్రతీ మార్పులోనూ, మీరు మీ భాగస్వామి వైపు చూసి... "ఈ రోజుకీ నా మనసుకి నచ్చిన ఏకైక వ్యక్తివి నువ్వే!" అని చెప్పగలిగితే...

అదే దీర్ఘకాలిక, సంతోషకరమైన వైవాహిక జీవితం యొక్క అసలైన రహస్యం.



ఎందుకంటే...

ప్రేమ అంటే ఒక్కసారి మాత్రమే ప్రేమించడం కాదు.

నిజమైన ప్రేమ అంటే... జీవితంలోని ప్రతీ దశలోనూ, అదే వ్యక్తితో పదే పదే కొత్తగా ప్రేమలో పడటం.

ఇక్కడ మనం వేసుకోవాల్సిన అత్యంత అందమైన ప్రశ్న ఏమిటంటే:

"ఈ రోజు మీతో ఉన్న జీవిత భాగస్వామి, మీరు మొదట ప్రేమించిన ఆ పాత వ్యక్తి మాత్రమేనా...? లేదా కలసి పంచుకున్న ఏళ్లు, పడిన కష్టాలు, చేసిన త్యాగాలు మరియు తీపి జ్ఞాపకాలతో రూపుదిద్దుకున్న ఒక కొత్త అందమైన వ్యక్తిగా మారారా?"

నిజమైన ప్రేమ అంటే ఇద్దరూ ఒకేలా ఉండిపోవడం కాదు... ఇద్దరూ కలసి మారుతూ, ప్రతీ రోజూ ఒకరినొకరు మళ్లీ మళ్లీ ఎంచుకోవడం!

## పార్టీకి అంకితం, ప్రజలకు ఆలంబనం: సతీష్ అరోరా జన్మదిన వేడుకలు"





**నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 19:** కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగిన సతీష్ ఆరోరా జన్మదిన వేడుకలు కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు... ప్రేమ, సేవ, పార్టీకి అంకితభావంతో నిండిన హృదయ స్పందనగా మారాయి. బిఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా జన్మదిన శుభసందర్భంగా బాలాజీ నగర్ డివిజన్‌లో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, డివిజన్ సెక్రెటరీ వెంకటేష్ చౌదరి, మరియు సీనియర్ నాయకుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక శివానంద రిహాబిలిటేషన్ సెంటర్, రాందేవ్ హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్లకు పండ్లు, బ్రెడ్స్ పంచిపెట్టారు. ఆకలితో ఉన్న వారికి ఓ చిన్న అందం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఓ పెద్ద ఆశ---అదే ఈ వేడుకల అసలైన సారం. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సతీష్ అరోరా ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతున్న తీరును గుర్తుచేశారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అడుగుజాడల్లో నడుస్తూ, తనదైన వ్యూహాలతో పార్టీని విజయపథంలో నడిపిస్తూ, కార్యకర్తల మనసుల్లో ఎప్పటికీ నిలిచిపోయే "చిన్నన్న"గా ప్రజలకు చేరువవుతున్న విధానం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారు అన్నారు. అంతటి సేవాభావంతో జరుపుకున్న ఈ జన్మదినం చూసిన వారందరిలోనూ ఒకే భావం వ్యక్తమైంది---పుట్టిన రోజు కేవలం కేక్‌కోసం కాదు... మనిషి బతుకును మంచి పనులతో అర్థవంతం చేసుకోవడానికే. ఈ కార్యక్రమంలో రాందేవ్ హాస్పటల్ సీఈఓ యోబు, కల్పనా, నాయినేని చిన్న తులసి రావు, సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు, వట్టి ఉపేందర్ రెడ్డి, పులి మురళి తదితర సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ జన్మదినం సందర్భంగా రెడ్డి సతీష్ అరోరాకి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, ఆయన సేవా తపన మరింత మందిలో మంచి ఆశలు నింపాలని అందరూ కోరుకున్నారు.

## కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు:- ఎర్ర యాకన్న





**నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి ఆగస్టు 19:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్‌లో కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ కూకట్‌పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను, సమాజంలోని వాస్తవ పరిస్థితులను తమ కెమెరా కళ్లతో ప్రపంచానికి పరిచయం చేస్తూ జర్నలిజంలో విశేష సేవలందిస్తున్న నమస్తే తెలంగాణ జర్నలిస్ట్ శ్రవణ్ కుమార్, ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ.. "ఒక చిత్రం కోట్ల మాటలు మాట్లాడుతుంది, వేల ప్రశ్నలను సంధిస్తుంది. లక్షల సమాధానాలకు సమానంగా నిలుస్తుంది" అని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలు సమాజానికి విలువైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పుట్టి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు సుజాత, సభ్యులు అనిల్ కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ గ్రామంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాట్ల ప్రవీణ్ మాజీ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేశ్ గౌడ్ డి సి సి డెలిగేట్ తమ్మీ కపిల్ కుమార్ మండల బిసి సెల్ అధ్యక్షులు గంగ మల్లు గ్రామ శాఖ అధ్యక్షులు కనికరపు గంగాధర్ మండల ఉపాధ్యక్షులు జక్క రాజలింగం సీనియర్ నాయకులు చిలువేరీ లక్ష్మీనారాయణ,భూపతిరెడ్డి, అక్బర్ పుట్టపర్తి పురుషోత్తం, షేక్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవతా దినోత్సవం కార్యక్రమం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామ శివారులోని ఇటుక బట్టీల వద్ద కూలీలకు గురువారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ప్రపంచ మానవత దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఆదేశాలతో అన్నదానం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ రీజినల్ కార్యదర్శి చాకు లింగం తెలిపారు. లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, కార్యదర్శి లింగం, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, అజీముల్లా, మోతిరామ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల్కొండ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు, గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని ఎం పీ పీ ఎస్ ఉర్దూ మీడియం (ఓల్డ్ ) పాఠశాలను ఏ పీ ఎం బి.గంగారాం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజన వసతిని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన వసతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పాఠశాలలో టాయిలెట్స్, మధ్యాహ్న భోజనం వండుటకు ప్రత్యేక వంట గది ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వసీం బేగం అధికారికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ మండల ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా సింధుల రాజేందర్



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా సింధుల రాజేందర్ ను గురువారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా ఆయనను సన్మానించారు.లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, సెక్రటరీ చాకు లింగం, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, కోశాధికారి వంశీ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా "మహనీయుడు" రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**బూర్గంపహాడ్ ఆగస్టు 20 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : మన భారతదేశ సాంకేతికతకు ఆధునిక పునాదులు వేసి, దేశంలోనే అనేక విప్లవాత్మకమైన సంస్కరణలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘనుడు, అణగారిన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింపుతూ తన తుదిశ్వాస వరకు దేశ అభివృద్ధి, సంక్షేమంకోసమే బ్రతుకుతూ తన ప్రాణాలనుసైతం విడిచినమహానేత మాజీ ప్రధాని, "భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి" సందర్భంగా.... బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆయా మండల పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఆ మహనీయుని చిత్రపటానికి నేడు పూలమాలలు వేసి ఆత్మీయ నివాళులు అర్పించి, వారి స్ఫూర్తిని, పోరాట కీర్తిని కొని ఆడారు ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల వేణు బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్, సారపాక, లక్ష్మీపురం గ్రామపంచాయతీల సర్పంచ్'లు,జిల్లా పార్టీ కార్యవర్గసభ్యులు "భద్రాద్రి జిల్లా లీగల్ సెల్" ప్రతినిధులు మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, విభాగ పెద్దలు, మైనార్టీ ప్రతినిధులు, పార్టీ యువజన శ్రేణులు,పార్టీ సోషల్ మీడియా సభ్యులు పలు విభాగాల ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో పేరు సరి చూసుకోండి

## ఎంపీడీవో శ్రీపతి బాపూ రావు



**పోరు తెలంగాణ మంచిర్యాల ఆగస్టు 20 :** జైపూర్ మండలంలోని గంగిపల్లి, ఎల్కంటి, టేకుమట్ల గ్రామపంచాయతీలను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు సందర్శించారు.ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ను గ్రామపంచాయతీ నందు పబ్లిష్ చేసిన సందర్భంగా గ్రామంలోని ఓటర్లందరూ వారి యొక్క వివరాలు ఓటర్ లిస్టులో ఉన్నాయో లేదో సరిచూసుకొని,ఒకవేళ నమోదు కాని వారు బిఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు.తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి గడువులోపు అందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎంపీడీవో తో పాటు ఏఈ హౌసింగ్ కాంక్ష,టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్,ఉపసర్పంచ్ గోనె ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శులు ఏ.సత్యనారాయణ,టి.శ్రీనివాస్,బిఎల్ఓ సుజాత,సరిత పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, ఆగస్టు 20: పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక ప్రగతి వైపు నడిపించిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ అభివృద్ధి, యువతకు అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు ఆయన వేసిన పునాదులు నేటికీ దేశ ప్రగతికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన పలు కీలక సంస్కరణలు, పథకాలు మరియు నిర్ణయాలను ఎమ్మెల్యే వివరించారు అదేవిధంగా జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశాలను కల్పించడం, విద్యా రంగంలో ఆధునికతకు ప్రాధాన్యత ఇవ్వడం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమివ్వడం వంటి చర్యలు ఆయన పాలనా దార్శనికతను ప్రతిబింబిస్తాయని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆలోచనలు మరియు దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు.

# కోరుట్లలో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడి ఆరోపణలు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు దర్యాప్తు ప్రారంభం




**పోరు తెలంగాణ ప్రతినిధి // మెట్ పల్లి :** షాపింగ్ మాల్‌లో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న 17 ఏళ్ల బాలికను పరిచయస్తుడైన వ్యక్తి బైక్‌పై తీసుకెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న బాలిక బుధవారం (ఆగస్టు 19) విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, తనకు పరిచయమైన వ్యక్తి ఇంటి వద్ద దింపుతానని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఆమెను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని కల్లూర్ రోడ్డు వైపు తీసుకెళ్లినట్లు తెలిపారు. అక్కడ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తన ఫిర్యాదులో ఆరోపించింది. ఘటన అనంతరం ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లికి చెప్పడంతో, ఆమె కోరుట్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలికి అవసరమైన వైద్య పరీక్షలు, ఇతర సహాయ చర్యలను చట్టప్రకారం చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మైనర్ బాలిక గోప్యతను దృష్టిలో ఉంచుకుని బాధితురాలి వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్





**బూర్గంపాడు ఆగస్టు 20 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు బూర్గంపాడు మండలంలోని ఉప్పు శాఖ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రాజీవ్ నగర్ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియల లోని అంశాలు, గుణకారాలు, బాగాహారాలు పిల్లలు అడిగిన వెంటనే చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి శ్రీమతి శ్రీదేవి, హెచ్ఎం ఉపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**భద్రాచలం ఆగస్టు 20పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాచలం కునవరం రోడ్‌లోని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీవిగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు సర్పంచ్ కృష్ణ ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... భారతదేశ ఆధునిక నిర్మాణానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారని అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు, యువతకు అవకాశాల కల్పన, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ గారి సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశానికి ఎన్నో సేవలు అందించిన ఘనత స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారిదని, ఆయన ఆశయాలు, దేశాభివృద్ధి కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, యువత అభ్యున్నతి, దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, కురిచేటి శ్రీను, బండారు నాగేశ్వరరావు, చాట్ల రవి, హనుమంతరావు, అందుర్తి క్రాంతి కుమార్, 11వ వార్డు సభ్యులు భూక్య సుశీల, 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, 13వ వార్డు సభ్యులు తాటి ఉదయ్, ఒగ్గె రమణ, లి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఆగస్టు 20 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం: మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఆర్ఎమ్, జీఆర్ఎమ్, సమన్వయ, సహాయోగ్ తదితర ఆధునిక పోర్టల్స్‌ను సమర్థవంతం గా వినియోగిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. సైబర్ నేరాల నియంత్రణ, ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి తదితర అంశాల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తూ సైబర్ క్రైమ్ సిబ్బంది కనబరిచిన ప్రతిభకు ఈ గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక విద్యను పటిష్టం చెయ్యడమే ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యం

## వెల్లుల్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి.



**పోరు తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల కాంప్లెక్స్ లో ప్రాథమిక తరగతులకు భోదించే ఉపాధ్యాయులతో ఈ విద్యా సంవత్సరం మొదటి కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్. ఎల్.ఎన్. (తొలిమెట్టు) కార్యక్రమం లో విద్యార్థులల్లో భాష నైపుణ్యాలు, గణితం లో చతుర్విద ప్రక్రియలు పెంపొందించడంలో ఉన్న అభ్యసన లోపాలను గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు గంటపాటు రెమెడిషన్ తరగతులు నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేర్చుటకు ఉపాధ్యాయులందరు కృషి చెయ్యాలని, ఈ సంవత్సరం" ఐ బ్రీతు ఇన్ ఎఫ్.ఎల్. ఎన్ – బ్రీత్ అవుట్ ఎఫ్. ఎల్. ఎన్ " స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచిస్తు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేసిన "ఎఫ్.ఎల్. ఎన్.సెల్ఫీ స్టాండ్ "దగ్గర ఉపాధ్యాయులు సెల్ఫీలు తీసుకోవడం అందరిని ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్స్ నర్సింగరావు, మల్లేశం, రాజేంద్రప్రసాద్, సి ఆర్ పి లు లక్ష్మి, రేవతి లు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారానే వ్యాధులను నియంత్రించవచ్చు :: డిఎం అండ్ హెచ్ఓ తుకారం రాథోడ్





**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం – సమిష్టి భోజనం కార్యక్రమం లో భాగంగా డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలతో కలిసి శ్రమదాన కార్యక్రమంలో డీఎంహెచ్వో తుకారం రాథోడ్ పాల్గొన్నారు ఆసుపత్రి పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు.ఆస్పత్రిలో అపరిశుభ్రత నెలకొనడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు.ప్రజలు కూడా ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు.ప్రతి నెల మూడో గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో,బస్తీ దవాఖానాల్లో,రెండవ గురువారం ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆశా కార్యకర్తలు శ్రమదానం–సమిష్టి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రి ల పరిసరాలు అన్నిటిని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత ఎనిమిది నెలల నుంచి ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి జిల్లాలో కొనసాగిస్తున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం సిబ్బంది అంతా కలిసి సమిష్టి భోజనం చేసి సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలపై చర్చిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వర్లు,ఆయుర్వేదిక్ డాక్టర్ రాజేందర్,ఫార్మసిస్ట్ శశికళ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

# మరణ ధృవీకరణ పత్రం అందజేత సర్పంచ్ కనికిరెడ్డి సతీష్



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఇటీవల మరణించిన గడ్డం గురవయ్య కుటుంబ సభ్యులకు సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కుమారుడు కుమార్ మాట్లాడుతూ మా కుటుంబం పెద్ద మరణించిన బాధలో ఉండగా సర్పంచ్ పాలకవర్గం కుటుంబ సభ్యులను పరామర్శించి వారే స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రం అందజేయడం చాలా బాగా అనిపించింది అన్నారు.ఈ కార్యక్రమంలో,వార్డ్ సభ్యులు కొండ్ర లక్ష్మణ్ డాక్టర్ బిష్మాచారి , గడ్డం సురేష్,మహేష్ మృతుని కుమారుడు కుమార్తెలు బంధువులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ అడుగుజాడలో నడవాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్.**



**మహేశ్వరం, ఆగస్టు 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** రాజీవ్ గాంధీ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకొని మహేశ్వరం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెలికాం, కంప్యూటర్ విప్లవానికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఇందిరా గాంధీ హత్య తర్వాత ప్రధాని పదవిని చేపట్టి భారతదేశానికి ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆయన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య, శివగంగ దేవాలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి నాయకులు సుభాష్, తిరుపతయ్య, జంగయ్య ముదిరాజ్, పాండు నాయక్, హరికృష్ణ ముదిరాజ్, మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, కాకి మల్లేష్, ప్రకాష్, యాదయ్య, రాకేష్ పాల్గొన్నారు.

# ఆధునిక భారత నిర్మాణ శిశిల్పి రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ మండల అధ్యక్షులలి లిఆశ బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు,రోగులకు పండ్ల పంపిణీ...**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20.(పోరు తెలంగాణ న్యూస్:) :** భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు, ఆధునిక భారత నిర్మాణ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ. కంప్యూటర్ విప్లవం, టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధి, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి ఎన్నో సంస్కరణలకు ఆయన పునాది వేసారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, సర్పంచ్ ఐరన్ నరసయ్య, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువశక్తికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసి, గ్రామీణ భారత అభివృద్ధికి కొత్త దిశ చూపారు. నేడు భారత్ సాంకేతిక రంగంలో సాధిస్తున్న ప్రగతికి రాజీవ్ గాంధీ దూరదృష్టి ఒక ముఖ్యమైన పునాది అని తెలిపారు. ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, శాస్త్రీయ దృక్పథంతో, యువత భాగస్వామ్యంతో, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి కృషి చేశారని సూచించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీమండల అధ్యక్షులు అనంతరెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్, నల్లపు శ్రీనివాస్, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, చేనేత అధ్యక్షులు బత్తిని సిద్ధ రాములు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు పిన్నం నాగేంద్ర వర్మ, మాజీ కో ఆప్షన్ సభ్యులు షమ్మీ, నయీమ్, అబ్రబోయిన రాజు, అబ్రబోయిన రాజయ్య, నిమ్మ బాలరాజ్

# గురుకుల పాఠశాలలో పరిశుభ్రత, మెనూ అమలులో నిర్లక్ష్యంపై ఆగ్రహం ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు



**దమ్మపేట ఆగస్టు 22 తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** :దమ్మపేట మండలంలో అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గండుగులపల్లి మోడల్ సోలార్ గ్రామం, మదనపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దమ్మపేట మండలం పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రోగుల వివరాలు, వైద్యులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు దీనిపై జిల్లా వైద్యాధికారిని ఫోన్‌లో సంప్రదించిన కలెక్టర్.. "మీ ఇంట్లో ఏదైనా పరికరం పనిచేయకపోతే ఇలాగే వదిలేస్తారా?" అని ప్రశ్నించారు. సుమారు రూ.3 లక్షల విలువైన వైద్య పరికరం ఏడాది కాలంగా పనిచేయకపోయినా దాని మరమ్మతులు, నిర్వహణకు సకాలంలో ఎందుకు చర్యలు తీసుకోలేదని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కీలకమైన పరికరాలు పనిచేయని పరిస్థితిలో ఉంటే వెంటనే స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వైద్య పరికరాల పనితీరును సమగ్రంగా పరిశీలించి, పనిచేయని పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలోని వైద్య పరికరాల నిర్వహణ బాధ్యతను సంబంధిత మెడికల్ అధికారి లేదా ప్రత్యేక అధికారికి అప్పగించాలని, అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మోడల్ సోలార్ గ్రామం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సోలార్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్యానెళ్లను పరిశీలించి, సోలార్ యూనిట్ల ఏర్పాటు, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైనింగ్ హాల్‌ను అనంతరం కిచెన్‌ను పరిశీలించి భోజనం తయారీ, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. మెనూలో పేర్కొన్న కూర అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్ వార్డెన్‌ను ప్రశ్నించారు. డైనింగ్ హాల్‌లో డస్ట్‌బిన్ ఉన్నప్పటికీ దానిని సక్రమంగా నిర్వహించకపోవడంతో హాల్‌లో అపరిశుభ్రత నెలకొనడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిశీలనల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట శిక్షణ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తహసీల్దార్ మురళి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి. జంగయ్య..**




**మహేశ్వరం, ఆగస్టు 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. గురువారం ప్రజా చైతన్య యాత్ర ను పురస్కరించుకొని తుక్కుగూడ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో విఫలమవుతుందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదలతో పేద కుటుంబాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను రూపొందించడం, దేశ సంపద కొంతమంది సంపన్న వర్గాల చేతిలోకి వెళుతున్నాయని ఆయన ఆరోపించారు. ఉపాధి అవకాశాలు పెంచుతామని యువతకు అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారి, ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, కార్యదర్శి జంగయ్య,ప్రభు లింగం, శివకుమార్, వంశీ వర్ధన్ రెడ్డి, పల్నాటి యాదయ్య, దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి, రమేష్, యాదగిరి, యాదయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

# భీమారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ






**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా, ఆగస్టు 20 :** వార్షిక తనిఖీలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, జైపూర్ సబ్‌డివిజన్‌కు చెందిన భీమారం పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ . భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ విభాగాల పనితీరు, కీలక రికార్డులు, శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ టిఎన్ఎస్ నమోదులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, సంబంధిత అధికారులు మరియు సిబ్బందిని అభినందిస్తూ పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు మరియు నమోదైన కేసులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలనిఆదేశించారు. కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ, నమోదైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా లినాణ్యమైన, సాక్ష్యాధారాలతో కూడిన దర్యాప్తులి చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, బాధితులకు రక్షణ మరియు భద్రత కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలపై వెంటనే స్పందించి, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు పోలీస్ సిబ్బంది పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత పెంపొందించి ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని తెలిపారు. లిలినేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్‌ను బలోపేతం చేస్తూ ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ ఎ . వెంకటేశ్వర్,సీఐ కె . నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఎ . రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశం


**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2026 ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి చెన్నూరి కిష్టయ్యతో పాటు పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, తూనికలు కొలతలు, సెర్ప్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 23,934 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను గుర్తించి, ఇప్పటి నుండే ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేని ఎత్తు ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేయాలని, గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, టార్పాలిన్ కవర్ల అవసరాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి ఇండెంట్ పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

## మోతే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్,స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**పోరు తెలంగాణ : (చాట్ల జితేంద్ర, వేల్పూర్ ) :** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం మోతే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్,ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏజిలిటీ సాఫ్ట్వేర్ సంస్థ వ్యవస్థాపకులు ఇస్మాయిల్ అబేద్ కువైట్ దేశం నుంచి మోతే ప్రభుత్వ పాఠశాలను సురేష్ కుమార్ విజయలక్ష్మి సందర్శించారు. వారు విద్యార్థులకు ఐదు లక్షల విలువగల స్పోర్ట్స్ డ్రెస్, స్కూల్ బ్యాగ్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దొల్ల రమేష్ రెడ్డి వారిని సాధారంగా ఆహ్వానించారు. సర్పంచ్ దోల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎజిలిటీ సంస్థ వారు మోతే పాఠశాలను దత్తత తీసుకోవడం చాలా అభినందనీయం, ఏజిలిటీ సంస్థకు గ్రామ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని, వారిని శాలువాతో సత్కరించారు. అలాగే వి డి సి సభ్యులు కూడా ఎజిలిటీ సంస్థ వారిని పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరంజ్యోతి కుమార్, వీడిసి సభ్యులు ద్యాగ రాజన్న, కల రాజేందర్,చేపురి మనోహర్,దమ్మాయి గంగారెడ్డి,రాచర్ల ప్రవీణ్, పిడుగు రాజేందర్, అల్లాపుల్ల గంగారెడ్డి,ఉపాధ్యాయ బృందం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన:: వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్






**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో భారతరత్న,మాజీ ప్రధాని అమరజీవి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధికి శాస్త్రీయసాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించిన సిద్ధాంతకర్త అని చెప్పారు18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటూ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయడమే వారికి అర్పించే ఘన నివాళులని రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ప్రజాప్రతినిలు,సర్పంచులు, కార్యకర్తలు,అభిమానులు, పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ అడుగుజాడలో నడవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్.**




**మహేశ్వరం, ఆగస్టు 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** రాజీవ్ గాంధీ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్ తెలిపారు. గురువారం రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకొని కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణా నాయక్ మాట్లాడుతూ.. టెలికాం కంప్యూటర్ విప్లవానికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఇందిరా గాంధీ హత్య తర్వాత ప్రధాని పదవిని చేపట్టి భారతదేశానికి ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆయన సేవలు నేటికీ గుర్తుండిపోతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కందుకూరు అధ్యక్షుడు కె. రాణా ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. అఫ్జల్ బేగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రోగులు పాల్గొన్నారు.

## "వ్యవసాయ పంటల డిజిటల్ సర్వే

**మండల వ్యవసాయ అధికారి భాస్కర్**






**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల ఆగస్టు 20 కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ పంట సర్వే పై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ, క్షేత్ర స్థాయి సర్వేయర్స్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ( వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) గుండ్లపల్లి రైతు వేదిక లో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, రైతు సోదరులు ఈ వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటలను డిజిటల్ క్రాప్ సర్వే చేయించుకోవాలి అని తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి క్షేత్ర స్థాయి సర్వేయర్ ఉంటారు. సర్వేయర్ మీ గ్రామానికి వచ్చినపుడు ప్రతి రెవెన్యూ సబ్ డివిజన్ సర్వే నెంబర్ లో ఉన్న పంట వివరాలు నమోదు చేసుకోవాలి. క్షేత్ర స్థాయి లో సర్వేయర్, సర్వే నంబర్ సబ్ డివిజన్ పరిధి లో 20 మీటర్ లో దగ్గరకి వెళ్ళినపుడు మాత్రమే ఆ పంట వివరాలు ఆన్లైన్ లో డిజిటల్ గా నమోదు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్ లో ఉన్న ప్రతి పంట సర్వే చేయడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులు వారికి సంబంధించిన ప్రతి సబ్ డివిజన్ సర్వే నంబర్ లో పంట వివరాలు సర్వేయర్ దగ్గర నమోదు చేసుకోవాలి అని సూచించారు. డిజిటల్ పంట సర్వే లో నమోదు కాని రైతుల కు పంట కొనుగోళ్ల సమయం లో ఇబ్బందులు ఉంటాయి అని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి


వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి.

జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు..



**మహేశ్వరం, ఆగస్టు 20, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కంకణ బద్ధులుగా పని చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మహేశ్వరం మండలంలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు దిశ నిర్దేశం చేశారు. ఉపాధ్యాయులు పట్టుదలతో నిర్వహిస్తే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కస్నా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, యాదయ్య, భాస్కర్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ ఆనంద్ కుమార్, సిపి నాయుడు, కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి మండల ఎక్స్ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు జన్మదిన సందర్భంగా పాటలసిడి ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20. (పోరు తెలంగాణ న్యూస్:) :** మాచారెడ్డి మండల ఎక్స్ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్ డాక్టర్ లోయపల్లి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ జానపద కవి గాయకుడు "ఐండ్ల రాము" రచించిన నాలుగు పాటల ఆడియో మరియు వీడియో సిడి ని నర్సింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటల్లో ఆయన జన్మదిన సందర్భంగా ఉమ్మడి మాచారెడ్డి మండలానికి చేసిన అభివృద్ధి మరియు రాజకీయ ప్రస్తావన, ఆయన జీవిత చరిత్రపై పాటలు ఉంటాయని రచయిత ఐండ్ల రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి 15వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్, ఎల్లంపేట్ సర్పంచ్ లక్ష్మీరాజం మాచారెడ్డి సర్పంచ్ సంతోష్ రెడ్డి, దేవుని పల్లి ఎస్ సర్పంచ్ అరవింద్, చింతల్ ఉప ఎస్ సర్పంచ్ నవీన్ రెడ్డి,పోతుల లక్షణ్, బాలు, భరత్, గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై ఆంజనేయులు

ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీస్ అధికారి అడ్డదారి. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టివేత...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20.(పోరు తెలంగాణ న్యూస్ ) :** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కేంద్రంలోని చెందిన ఓ వ్యక్తి కేసు విషయంలో స్టేషన్ బెల్ నిమిత్తం రాజంపేట ఎస్సై ఆంజనేయులు ఆశ్రయించాడు ఎస్సై పని చేసి పెడతానంటూ రూ లక్ష డిమాండ్ చేశాడు. చివరికి. రు 50, వేలకు ఒప్పందం కుదురుచుకున్నాడు బాధితుడు గతంలో 20. వేలు ముట్టజెప్పాడు మిగతా రూ 30 వేలు ఇచ్చే క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డి లోని ఎన్జివోస్ నివాసంలో బాధితుడు నుంచి రాజంపేట ఎస్సై ఆంజనేయులు రు 30, వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండగా పట్టుకున్నారు.

# నాన్ మ్యాపింగ్ ఓటర్లకు వెంటనే నోటీసులు జారీ చేయాలి

కలెక్టర్ కె.హరిత...



**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్యతో కలిసి తహసిల్దార్లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లాలో మ్యాపింగ్ కాని ఓటర్లు 20,929 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వీరందరికీ నిర్ణీత గడువులోగా నోటీసులు అందించి, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఆధారాలను స్వీకరించాలని ఆదేశించారు. అక్టోబర్ 5వ తేదీలోగా నాన్ మ్యాపింగ్ ఓటర్ల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేరు, తండ్రి పేరు, వయసు వంటి చిన్న వ్యత్యాసాలను బూత్ స్థాయి అధికారులు, తహసిల్దార్ లాగిన్‌ల ద్వారా సరిచేయవచ్చని, దీనివల్ల అనమలిస్ జాబితాలోని ఓటర్ల సంఖ్యను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఎన్రోల్మెంట్ లో భీమారం జెడ్ పి ఎస్ ఎస్ కు మొదటి స్థానం



**పోరు తెలంగాణ, మంచిర్యాల ఆగస్టు 20 :** భీమారం జెడ్పిఎస్ఎస్ లో భీమారం ఎంఈఓ శ్రీనివాస్ అధ్యక్షతన మండలం లోని ఉపాధ్యాయలకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా భీమారం మండలం మంచిర్యాల్ జిల్లాలో ఎన్రోల్మెంట్ లో మొదటి స్థానం సాధించడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా భీమారం మండలంలోని ఖాజీపల్లి పాఠశాల,తాళ్లగూడెం పాఠశాలలు మండల స్థాయిలో మొదటి,రెండు స్థానాలు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది.

# సిర్పూర్(టి)లో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

వాహనం సీజ్...




**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్(టి) మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అధికారులు అడ్డుకున్నారు. ఆగస్టు 20న జిల్లా పౌరసరఫరాల అధికారి వజీద్ అలీ, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజ్ కుమార్, సిర్పూర్(టి) గిర్దవర్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. సిర్పూర్(టి) చుట్టుపక్కల గ్రామాల కార్డుదారుల నుండి కొనుగోలు చేసిన 63 బస్తాలు (సుమారు 30 క్వింటాళ్లు) పిడిఎస్ బియ్యాన్ని మహేంద్ర పికప్ వాహనం (టి జి20టి 2185) ద్వారా మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తుండగా సిర్పూర్(టి) వద్ద పట్టుకున్నారు. సిర్పూర్(టి)కు చెందిన సురేష్ తేకేదార్ ఈ ఘటనలో నిందితుడిగా గుర్తించారు. ప్రభుత్వం ఉచితంగా అందించే పిడిఎస్ బియ్యాన్ని దుర్వినియోగం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్

**పోరు తెలంగాణ మంచిర్యాల,ఆగస్టు 20, 2026 :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీస మద్దతు ధరలు నిర్ణయించడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహమ్మద్ శాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2026-27 సీజన్ లో రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.




| పంట | 2025-26 MSP (₹/క్వింటాల్) | 2026-27 MSP (₹/క్వింటాల్) | పెరుగుదల (₹/క్వింటాల్) |
|---|---|---|---|
| 1. వరి (సాధారణ) | ₹2369 | ₹2441 | ▲ ₹72 |
| 2. వరి (గ్రేడ్ A) | ₹2389 | ₹2461 | ▲ ₹72 |
| 3. జొన్న (హైబ్రిడ్) | ₹3699 | ₹4023 | ▲ ₹324 |
| 4. జొన్న (మల్దండి) | ₹3749 | ₹4073 | ▲ ₹324 |
| 5. బాజ్రా | ₹2775 | ₹2900 | ▲ ₹125 |
| 6. మొక్కజొన్న | ₹2400 | ₹2410 | ▲ ₹10 |
| 7. రాగి | ₹4886 | ₹5205 | ▲ ₹319 |
| 8. తూర్ / కందులు | ₹8000 | ₹8450 | ▲ ₹450 |
| 9. పెసర్లు | ₹8768 | ₹8780 | ▲ ₹12 |
| 10. మినుములు | ₹7800 | ₹8200 | ▲ ₹400 |
| 11. వేరుశెనగ | ₹7263 | ₹7517 | ▲ ₹254 |
| 12. సోయాబీన్ | ₹5328 | ₹5708 | ▲ ₹380 |
| 13. సూర్యకాంతి | ₹7721 | ₹8343 | ▲ ₹622 |
| 14. నువ్వులు | ₹9846 | ₹10346 | ▲ ₹500 |
| 15. పత్తి (మీడియం స్టేపుల్) | ₹7710 | ₹8267 | ▲ ₹557 |
| 16. పత్తి (లాంగ్ స్టేపుల్) | ₹8110 | ₹8667 | ▲ ₹557 |
| 17. నైజర్ విత్తనాలు | ₹9537 | ₹10052 | ▲ ₹515 |

గమనిక: పై ధరలు ₹/క్వింటాల్ లో ఇవ్వబడ్డాయి.

# కాగజ్‌నగర్-దహెగాం రహదారి పనుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నిరసన



**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలంలో కాగజ్‌నగర్-దహెగాం ప్రధాన రహదారి పనుల్లో నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. కొత్మీర్ నుండి పెసరగుంట వరకు రహదారి బురదమయంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు నిరసన చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. 2023లో కొత్మీర్ నుండి దహెగాం వరకు డబుల్ రోడ్డు మంజూరైనా ఎన్నికల కోడ్ కారణంగా పనులు నిలిచిపోయాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వారం రోజుల్లోగా రహదారి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంభగౌని సులోచన సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ, మంచిర్యాల,ఆగస్టు 20, 2026:** ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ లో గల వేలాల ఇసుక రీచ్ ని తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించేందుకు ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 163 జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సద్భావన దివస్‌గా ఘనంగా వేడుకలు



**పోరు తెలంగాణ నెక్కొండ ఆగస్టు 20 :** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ గారి 82వ జయంతిని నేడు నెక్కొండలో సద్భావన దివస్‌గా ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. "నవభారత నిర్మాత, యువ సాధికారతకు స్ఫూర్తి ప్రదాత" అంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ టెలికాం, కంప్యూటర్ విప్లవానికి నాంది పలికారు. యువతకు 18 ఏళ్లకు ఓటు హక్కు ఇచ్చి రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించారు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సాంకేతికతను విద్యార్థులు సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**పోరు తెలంగాణ, మంచిర్యాల,ఆగస్టు 20, 2026:** విద్యార్థులు సైన్స్ ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ అంశాలను సృజనాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సైన్స్ డ్రామా వంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తదితర సమకాలీన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలను అభినందనీయమని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బృందం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల నుండి 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా సూత్రాలను కచ్చితంగా పాటించాలని ఆదేశం



**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్‌నగర్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డివిజన్ స్థాయి కార్మికుల సమావేశంలో ఆసిఫాబాద్ డీఈ (టెక్నికల్) సుధాకర్ విద్యుత్ ఉద్యోగులు భద్రతా సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని, సంస్థను ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. హెల్మెట్, ఎర్త్ డిస్చార్జింగ్ రాడ్, టెస్టర్, గ్లౌజులు తప్పనిసరిగా ధరించి పనులు చేయాలని సూచించారు. ఎన్‌పీడీసీఎల్ సంస్థ ఆదేశించిన వన్ మినిట్ రూల్‌ను తప్పనిసరిగా పాటించాలని కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. భద్రతా సూత్రాలు పాటించి రైతులు, వినియోగదారులకు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ఏడీఈ ఇర్ఫాన్ అహ్మద్, ఏఈలు జగన్మోహన్, రవీందర్, అంజన్ కుమార్, కమలాకర్, అఖిల్ అహ్మద్, యూనియన్ నాయకులు ఎమ్మాజీ సతీష్, పి.వెంకటేష్, డివిజన్ పరిధిలోని ఉద్యోగులు.పాల్గొన్నారు



# పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన






**పోరు తెలంగాణ, మంచిర్యాల ఆగస్టు 20 :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. అధికారులతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రోడ్లు, వాటర్ ప్లాంట్, స్మశానవాటిక, వీఓ భవనం, పోచమ్మ ఆలయానికి రోడ్డు వంటి అభివృద్ధి పనులకు హామీ ఇచ్చారు. జలసిరి, ఫామ్ కుంటలు, ఆయిల్పామ్, సోలార్పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అర్హులందరూ పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఎప్రజల వద్దకే వెళ్లి.. సమస్యలు తెలుసుకుని.. పరిష్కారమే లక్ష్యంగా పల్లె పల్లెలో ప్రజా పాలన నిర్వహించడం జరిగింది...

# హుడ్కిలి అటవీ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు, పెద్దపులి దాడిలో పశువు మృతి




**పోరు తెలంగాణ ఆగస్టు 20: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ రేంజ్ పరిధిలోని హుడ్కిలి గ్రామ అటవీ ప్రాంతానికి సందర్శకుల తాకిడి పెరగడంతో అటవీశాఖ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. పెద్దపులి సంచారం నేపథ్యంలో పలుమార్లు హెచ్చరించినా సందర్శకులు పట్టించుకోకపోవడంతో బోర్డు ఏర్పాటుతో పాటు నిరంతరం కాపలా ఏర్పాటు చేశారు. చీలపల్లి గ్రామానికి చెందిన గొడ్ల మల్లు యొక్క బర్రె దూడ ఇటుకలపహాడ్ అటవీ ప్రాంతంలో మేత మేస్తుండగా బుధవారం పెద్దపులి దాడిలో మృతి చెందింది. అటవీశాఖ అధికారులు పంచనామా నిర్వహించి నష్టపరిహారం కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు.

# సీనియర్ సిఆర్పీల శిక్షణ



**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి ఆగస్టు 20.(పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని 15 గ్రామ సంఘాలకు, కరీంనగర్ నుండి వచ్చిన సీనియర్ సిఆర్పిలు లత , రూప కలిసి ప్రతిరోజు ఒక గ్రామ సంఘానికి మరియు మహిళ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇట్టే కార్యక్రమానికి వచ్చిన జిల్లా అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి మేడం మాట్లాడుతూ సంఘాల నిర్వహణ, సంఘ సభ్యులకు కావలసిన మౌలిక సదుపాయాలు, ప్రతి కుటుంబానికి అదనపు ఆదాయం పొందడం, తక్కువ వడ్డీ రేట్ల యొక్క ప్రాముఖ్యత, ఎం ఆర్ ఎల్ ఎం లోకోస్ అప్ లో సంఘ సభ్యుల డేటా ఎంట్రీ చేయడం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పనితీరు గురించి సంఘ సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఐబీ డీపీఎం శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు భూలక్ష్మి,ఇంచార్జీ ఏపిఎం వెంకట్ రాజా గౌడ్,సీసీ క్రిష్ణ మరియు వివో ఏ లు పాల్గొన్నారు.

